# ప్రియసఖి

-జి.ఆర్.కె.మూర్తి

కరీంనగర్ బస్ స్టేషన్ చాలా కోలాహలంగా ఉంది. బస్సు కోసం పరుగెత్తేవారు, వచ్చిన బస్సు బోర్డును చూసి నిరుత్సాహంగా తమ బస్సుకాదు అని గొణుక్కొంటూ వచ్చి కూర్చునేవాళ్ళూ అక్కడ కనబడుతున్నారు.

అప్పుడే వినబడింది మైక్ ఎనౌన్స్‌మెంట్ మంథని బస్సు 10వ నంబరు ప్లాట్‌ఫారంపై వచ్చిందని.

అప్పటి వరకూ దిగులుగా కూర్చున్న భరద్వాజ భారంగా లేచాడు.

తన బ్రీఫ్‌కేస్ చేతిలోనికి తీసుకొని బస్సులోని ఒక సీట్లో ఉంచి కిందకు దిగాడు.

అతని కౌగిలిలో ఒదిగిపోయి వెక్కివెక్కి ఏడుస్తూ "భరత్ నన్ను మర్చిపోవు కదూ!" అంటోన్న గౌతమిని ఓదారుస్తూ "మా ఇంట్లో ఒప్పించి నిన్ను తప్పకుండా పెళ్ళిచేసుకొంటానుగా ప్లీజ్ ఏడవకు" అన్నాడు భరద్వాజ.



అక్కడ ఉన్న వాళ్ళందరికీ అదో పెద్ద సీన్‌గా తయారయింది.

ప్రతి ఒక్కరూ అటువైపే చూడసాగారు.

కాని ఆ జంట ఎవర్ని పట్టించుకోవడంలేదు వారి లోకం వారిదేగా కన్పిస్తున్నారు.

భరద్వాజ మంథని గ్రామ నివాసి. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత కరీంనగర్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, సెంటర్లో ఇంగ్లీష్ లిటరేచర్‌లో సీట్ రావడంతో కరీంనగర్‌లోనే రూం తీసుకొని ఉండి చదువుకొన్నాడు.

ఆరోజుతో ఎమ్మే ఫైనల్ పరీక్షలు అయిపోవడంతో ఇంటికి బయలుదేరాడు.

భరత్ చిన్నప్పటి నుండి ర్యాంక్ విద్యార్థి. ఈసారి కూడా యూనివర్శిటీ ఫస్ట్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాడు.

డిగ్రీ స్థాయి నుండే గేయాలు చిన్న చిన్న కథలూ రాస్తూ ఉండటంతో అతనిలో సృజనాత్మక శక్తి బాగా అభివృద్ధిచెందింది. జాతీయ స్థాయి సెమినార్లలో కూడా పాల్గొన్న మెరిటోరియస్ స్టూడెంట్ భరద్వాజ.

ఇన్ని గొప్ప లక్షణాలున్నప్పటికీ అతన్లో ఎంతో నిరాడంబరత కనబడుతూ ఉండేది.

అతని క్లాస్‌మేట్ గౌతమి. రామ్‌నగర్లో నివసిస్తున్న ఒక గౌరవనీయమైన మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన అమ్మాయి. భరద్వాజ ఆమె ఆరాధ్య దైవం.

ఎంతో కాలం ఆలోచించి తీసుకొన్న నిర్ణయాలు వారివి. వాళ్ళిద్దరూ పెళ్ళి చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నారు. ఆమె అతడికి సెండాఫ్ ఇవ్వటానికి బస్టాండ్‌కు వచ్చింది.

కొంచెం సేపటికి బస్సు స్టార్ట్ కావడంతో భరద్వాజ లోపలికి ఎక్కి కిటికీ నుండి గౌతమినే చూస్తూ కూర్చున్నాడు.

గౌతమి కన్నీరు కారుస్తూ గాల్లోనికి చెయ్యి ఊపుతూ టాటా చెప్పింది. ఆ బస్సు కనుమరుగయ్యే వరకూ.

ఆ బస్సు కర్కశంగా వాళ్ళిద్దర్ని విడదీస్తూ కనుమరుగైపోయింది. కండక్టర్ వద్ద టిక్కెట్టును తీసుకొన్న భరద్వాజ తన ఆలోచనల్లో మునిగిపోయాడు.

ఆరోజు ఆర్.కె.నారాయణ్ "ది గైడ్" పై సెమినార్ అయిన తర్వాత క్లాస్‌లో అనేక రకాలైన ప్రశ్నలు వచ్చాయి. వాటన్నిటికీ ఓపిగ్గా సమాధానాలు ఇచ్చిన తర్వాత భార్గవ్‌తో కలిసి క్యాంటిన్లో కాఫీ తీసుకుంటోన్న సమయంలో "హలో, భరద్వాజ గారూ కంగ్రాచ్యులేషన్స్ మీ సెమినార్ అద్భుతంగా ఉందండీ" అన్న మాటలతో వెనక్కి తిరిగిన భరద్వాజకి గౌతమి, సుమ కన్పించారు.

"మరి ఈ శుభ సందర్భంలో పార్టీ ఇవ్వరూ?" అన్న గౌతమి ప్రశ్న.

ఎప్పుడూ ఏ ఆడపిల్లతో మాటలాడని భరద్వాజ కొంచెం తడబడ్తూ...

"కూర్చోండి. ఏం కావాలి మీకు?" అడిగాడు.

"ఈసారికి టీ చాల్లెండి" అంది గౌతమి.

"మీ అభిప్రాయాలు చాలా బాగా నచ్చాయండి". అంటూ మాట కలిపింది.

"థ్యాంక్స్" అన్నాడు పూడుకుపోయిన కంఠంతో భరద్వాజ.

మీరు ఎప్పుడు ఎవరితోనూ మాట్లాడటం చూడలేదు మన భార్గవ్ గారితో తప్ప. "మీరు ఎందుకని అందర్ మింగిల్ కాలేరు? అని ప్రశ్నించింది గౌతమి. నాకు ఎక్కువగా మాట్లాడటం అలవాటు లేదు" అని తేలిగ్గా దాటవేశాడు భరద్వాజ.



కెంచు చిన్నన్న, కార్టూనిస్ట్, పోస్ట్ః చిన్నమెట్‌పల్లి, మం: కొరుట్ల, జిల్లా-కరీంనగర్-505 453.

ఆనాటి నుండి ప్రారంభమైన వారి పరిచయం ప్రేమగా మారింది. లిటరేచర్ అంటే ఎంతో ఇష్టమై భరద్వాజ, గౌతమి, సుమ, భార్గవ్‌లు గంటల తరబడి అనేక విషయాలు డిస్కస్ చేసేవారు.

మధ్యలో అప్పుడప్పుడు గౌతమి పాటలు పాడి వినిపించేది.

ఆమె కంఠం కోటి వీణలు మీటు తున్నట్లు ఉండేది. ప్రత్యేకంగా ఆమె పాడే పాటలలో హిందోళ రాగం, కళ్యాణ రాగాలు అద్భుతంగా ఉండేవి.

అందుకనే అంటారు "కళ్యాణి" రాగం రాగాలన్నింటికీ మాతృకవంటిదని. సంగీతంలో కూడా ప్రవేశమున్న భరద్వాజ ఆమెకు కొన్ని సలహాలిస్తూ ఉండేవాడు.

అసలు భరద్వాజతో మాట్లాడటమే ఒక ఎడ్యుకేషన్. కొద్దిసేపు మాటలలో అనేక విషయాలను తెలుసుకోవచ్చు. అతనే టాపిక్ మీదనైన అనర్గళంగా మాట్లాడేవాడు.

ధానికి తోడు అతను మాటల్లో ఒకరకమైన సునిశితమైన హాస్యం తొంగిచూసేది! అతడి మాటలకి గౌతమి సమాధానంగా గలగల పారే సెలయేరులా నవ్వేది.

ఆమె నవ్వినపుడు బుగ్గలపై పడే సొట్టల్ని అపురూపంగా చూసేవాడు భరద్వాజ.

ఆమెది ఒక అనూహ్యమైన అందం, కొటేరులాంటి ముక్కు, పెద్ద పెద్ద కళ్ళు, చిన్నమూతి, గులాబీ రంగు పెదాలు, నవ్వినప్పుడు తళుక్కున మెరిసే చక్కని పల్వరుస, నుదుటి మీద చిన్న బొట్టు, శంఖంలాంటి మెడ, ఆ మెడలో సన్నని బంగారు గొలుసు. ఆ బంగారు గొలుసుతో పోటీపడే మేనిఛాయ.

ఒక మాదిరి ఎత్తు, నడకలో హొయలు, నడిచేటప్పుడు లోలకంలా ఊగే జడ, ఆ జడలో రెండు గులాబీలు.

ఏమంత అలంకరణ లేకపోయినా ఏదో ఆకర్షణ, ఎన్నిసార్లు చూసినా తనివి తీరని అందం కలిగిన ఈమెను ప్రబంధ సాహిత్యంలోని ఏ పాత్రతో పోలుద్దామన్నా ఆమె అందానికి సాటిలేదు.

బహుశ బ్రహ్మ ప్రత్యేకమైన శ్రద్ధతో ఏర్చికూర్చి దేవలోకాలకు పంపవలసిన ఆమెను పొరపాటున భువికి పంపలేదు కదా.. అన్పించేది చూసేవాళ్ళకి.

సహజంగా అందమైన ఆడపిల్లలకు చాలా గర్వం ఉంటుందంటారు. దానికి భిన్నంగా గౌతమిలో ఇసుమంత గర్వాన్ని కూడా మనం చూడలేం.

చాలా ఫ్రెండ్లీగా మాట్లాడుతుంది.

"ఏయ్ బుద్ధావతారం కొంచెం మాట్లాడితే నోటి ముత్యాలు రాలవులే" అని రెచ్చగొట్టి మరి మాట్లాడించే



## ఆలస్యం

"మొన్నొకడిని రైల్లో కలిశాను. అరగంటలో చాలా విషయాలు మాట్లాడుకున్నాం. తీరా అరగంటయ్యాక వాడేమంటాడో తెలుసా? నేను పరమలుచ్చానట!" అన్నాడు వంశీ.

"ఎందుకింత ఆలస్యం చేశాడు? పిచ్చి వెధవ!" అన్నాడు సురేష్.

-పి.వి.మురళీ కృష్ణ
ఇ.నం.16-11-418/3/2,
ఆంధ్రా లా టైమ్స్ దగ్గర
దిల్‌సుఖ్‌నగర్
హైదరాబాద్-500 036.

వ్యక్తి గౌతమి.

చదువులో కూడా బాగా ప్రోత్సహించేది. ప్రతి మగవాడి విజయం వెనుక ఒక ఆడది ఉంటుంది" అనే నానుడి తెలుగులో ఉంది. అలాగే అతని విజయం వెనుక గౌతమి హస్తం ఉంది అని నిర్ద్వంద్వంగా చెప్పవచ్చు.

"బాబూ టైం ఎంతైంది?" అన్న పక్కవ్యక్తి కంఠంతో ఈ లోకానికి వచ్చాడు భరద్వాజ.

"ఆ! 5 గంటలయింది"

"అరె! అప్పుడే మంథని వచ్చాం?" అని ఆశ్చర్య పడుతూ సెంటర్లో దిగి ఇంటిదారి పట్టాడు భరద్వాజ.

"ఏమేవ్! భరత్ వచ్చాడు!" అన్న తండ్రి కేకతో సంతోషంతో పరుగున వచ్చిన తల్లిని చూసి సంబరపడి పోయాడు భరద్వాజ.

కుశల ప్రశ్నల అనంతరం ఊరి విషయాలు కొంచెం సేపు ముచ్చటించుకొన్నారు.

రాత్రి భోజనాల సమయంలో పెళ్ళి విషయం ప్రస్తావనకు తెచ్చాడు తండ్రి గోపాలరావు.

"నా మిత్రుడు భాస్కరరావు గారి అమ్మాయిని ఇస్తామని వచ్చారు. మరి నువ్వు చేసుకొంటావని మాటిచ్చాను కూడా"

ఈ మాటలకు విస్తుపోయిన భరద్వాజ కొంచెం తేరుకొని " ఈ సంబంధం నేను చేసుకోను, నేను మా కాలేజీలో ఒక అమ్మాయిని ప్రేమించాను ఆ పిల్లను మాత్రమే పెళ్ళి చేసుకొంటాను" చెప్పాడు.

ఈసారి ఆశ్చర్యపోవటం వారివంతయింది.

"కనీసం ఆ పిల్లను చూసిరా తర్వాత నీకు నచ్చకపోతే అదే విషయం చెప్పవచ్చు" సలహా ఇచ్చాడు.

"ప్రత్యేకంగా చూడనవసరం లేదు, ఆ పిల్లనాకు నచ్చుదు" అని చెప్పాడు భరద్వాజ.

కాని కేవలం తల్లిదండ్రుల సంతృప్తి కోసం పెళ్ళి చూపులకు ఒప్పుకొన్నాడు.

ఇక గౌతమి పెళ్ళి చూపులకోసం అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందని చెప్పాడు గౌతమి తండ్రి భాస్కరరావు.

"వెంటనే నేను ఈ పెళ్ళి చేసుకోను నేను ప్రేమించిన వ్యక్తిని మాత్రమే పెళ్ళి చేసుకొంటా" చెప్పింది.

దానికి సమాధానంగా గౌతమి తల్లి" సరే! నీ ఇష్టం వచ్చిన వాణ్ణి చేసుకోవే! మేము కూడా ఏ సుయ్యో గొయ్యో చూసుకొంటాం!" అంటూ బాధపడింది. ఎట్టకేలకు పెళ్ళి చూపులకు ఒప్పించారు గౌతమిని.

కుమిలి కుమిలి ఏడ్వటం తప్ప ఏమిచేయలేక పోయింది గౌతమి. ఒక వారంలో వస్తానని చెప్పిన భరద్వాజ పది రోజులైన రాకపోవడంతో చాలా కోపం వచ్చింది. ఎదురు చూసి చూసి విసిగివేసారిపోయింది గౌతమి.

ఆరోజు 19వ తేది భరత్ పెళ్ళి చూపులను హుజూరాబాద్‌లోని పిల్ల అన్న వాళ్ళ ఇంటివద్ద ఏర్పాటు చేశారు.

పిల్ల అన్న స్టేట్ బ్యాంక్ మేనేజర్ కావటం మర్యాద లన్నీ చాలా గ్రాండ్‌గానే జరిగాయి.

టీ, కాఫీల అనంతరం పెళ్ళి కూతుర్ని తీసికొని వచ్చి కూర్చోబెట్టారు.

పెళ్ళి కూతురు వైపు చూడటమే మానేశాడు.

ఇంతలో తండ్రి "ఒరేయ్ భరత్ ఒక్కసారి పిల్లని చూడరా! క్లియోపాత్రలా ఉంది" అన్న మాటలకు పక్కనే ఉన్న తల్లి "ఊ ఇక చాల్లేద్దురూ ఇక్కడ కూడా మీ ఇంగ్లీష్ లెక్చరర్ బుద్ధులను పోనిచ్చుకొన్నారుకాదు" అంది వ్యంగ్యంగా.

కోపంగా తలెత్తిన భరద్వాజకి ఎదురుగా గౌతమి కన్పించింది. గౌతమి తలెత్తి సమ్మోహనంగా ఒక్కసారి నవ్వింది.

ఆ! అదే నవ్వు గల గల పారే సెలయేరులా! బుగ్గమీద అవే డింపుల్స్, భరద్వాజ ఆనందానికి అవధులు లేవు. నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ మొట్టమొదటిసారి చంద్రమండలం పై అడుగిడినప్పుడు, టెన్సింగ్ నార్కె, మౌంట్ ఎవరెస్ట్‌ను ఎక్కినపుడు, జాన్ కీట్స్ గ్రీకు సాహిత్యంలోని హోమర్ వర్క్స్ చదివినప్పుడు బహుశా ఈ ఆనందాన్నే అనుభవించి ఉంటారేమో.


అటువంటి అనుహ్యమైన ఆనందాన్ని అనుభవించాడు భరద్వాజ.

"అబ్బ చిదిమి దీపం పెట్టొచ్చు. నీకు ఆ అమ్మాయి నచ్చిందా బాబూ" అని అడిగింది తల్లి.

"నచ్చటం ఏంటమ్మా నేను ప్రేమించిన అమ్మాయి ఈ పిల్లే."

తల్లికి తెలీకుండా గౌతమి వంక కొంటెగా చూస్తూ అన్నాడు భరద్వాజ. ★

-జి.ఆర్.కె.మూర్తి
వేదుల్లపల్లి
బాపట్ల-మండలం
గుంటూరు-జిల్లా.




ఎ.సరోజ, ఇ.నం.12-11-933, వారాసిగూడ, సికింద్రాబాద్.